ఆకాశవాణి, హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23.06.2025 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పుల సంక్షోభం సర్వసాధారణమైన నేపథ్యంలో సుస్థిరత  నినాదం కాదని, కానీ అది ఒక అవసరం అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు,
2. చమురు, సహజ వాయువుల నౌకాయాన మార్గాల్లో ఒకటైన హార్మూజ్ జలసంధిని మూసి వేయాలని ఇరాన్ ప్రతిపాదించిన నేపథ్యంలో అమెరికా ఈ ప్రాంతమంతటా తన సైనిక బలగాలను అప్రమత్తం చేసింది.
3. గడచిన పదకొండు సంవత్సరాలుగా సాంకేతికత దేశ అభివృద్ధికి చోదక శక్తిగా మారిందని విజ్ఞాన శాస్త్ర సాంకేతిక సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.
4. ఈరోజు ఇంట్రా-డే ట్రేడింగ్‌లో ముడి చమురు ధరలు దాదాపు ఒక శాతం పెరిగాయి.

PREZ - ACCOUNTANT

ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పుల సంక్షోభం సర్వసాధారణమైన నేపథ్యంలో సుస్థిరత నినాదం కాదు, అది ఒక అవసరం అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు, ఢిల్లీలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్ల నేషనల్ స్టూడెంట్స్ కాన్వొకేషన్ 2025ను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో వారి నైపుణ్యాలతో భూగ్రహం పై గొప్ప మార్పును తీసుకురాగలరని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను ఈ రోజు ప్రపంచంలోనే బలమైనదిగా మార్చడంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కీలక పాత్ర పోషించిందని ఆమె అన్నారు. దేశ పురోగతిలో ICMAI భాగస్వామిగా ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు వివిధ సంస్థల విధాన రూపకర్తలకు చాలా విలువైన మద్దతును అందిస్తోందని రాష్ట్రపతి అన్నారు. అకౌంటింగ్ ప్రాక్టీస్ కు భారతదేశంలో సుదీర్ఘ చరిత్ర ఉందని అకౌంటింగ్, జవాబుదారీతనం ఒక దానికి ఒకటి పరస్పరం అనుసంధానమై ఉన్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

(బైట్ - ద్రౌపది ముర్ము)

NSD

EVE IRAN-ISRAEL CONFLICT

ఇరాన్ ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఇరాన్ ప్రయోగించిన క్షిపణిని అడ్డగించిన కొద్దిసేపటికే ఇరాన్‌పై కొత్త వైమానిక దాడులు నిర్వహించినట్లు ఇజ్రాయెల్ సైన్యం ఈ తెల్లవారుజామున ప్రకటించింది. ఇరాన్‌లోని కెర్మాన్‌షా ప్రావిన్స్‌లోని సైనిక మౌలిక సదుపాయాల ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని, క్షిపణి ప్రయోగ నిల్వ సౌకర్యాలను ధ్వంసం చేసినట్లు తెలిపింది. మరోవైపు, ప్రపంచంలోని అత్యంత కీలకమైన చమురు సహజవాయువు నౌకాయన మార్గాలలో ఒకటైన హార్ముజ్ జలసంధిని

మూసివేయాలనే ప్రతిపాదనను ఇరాన్ పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, ఇది ఇరాన్ సుప్రీం జాతీయ భద్రతా మండలి ఆమోదం తర్వాత అమలు చేస్తారు. ఇదిలా ఉండగా, అమెరికా ఈ ప్రాంతం అంతటా తన సైనిక బలగాలను అప్రమత్తంగా ఉంచింది. హార్ముజ్ జలసంధి నిరవధిక మూసివేత ప్రపంచ ఇంధన భద్రత ఆర్థిక స్థిరత్వానికి అస్తిత్వ ముప్పుగా పరిణమించడంతో జలసంధిని తెరిచి ఉంచడానికి నౌకలతో దాడి చేయడానికి పెంటగాన్ సిద్ధమవుతోందని తెలుస్తోంది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి నేడు మాస్కోకు చేరుకుని. ప్రాంతీయ అంతర్జాతీయ పరిణామాలకు సంబంధించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇతర సీనియర్ అధికారులతో చర్చలు జరిపారు.

NSD

EVE JITENDRA - SCIENCE

గడచిన పదకొండు సంవత్సరాలుగా సాంకేతికత దేశ అభివృద్ధికి చోదక శక్తిగా మారిందని విజ్ఞాన శాస్త్ర సాంకేతిక సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో పదకొండు సంవత్సరాలలో శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించిన విజయాలపై జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సింగ్ మాట్లాడుతూ, 2014లో కేవలం 50 జీవ విజ్ఞాన రంగంలో అంకుర పరిశ్రమలు మాత్రమే ఉన్నాయని, అవి నేటికీ పది వేలకు పైగా పెరిగాయని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ బలమని చెబుతూ, స్థిరమైన అభివృద్ధికి జీవవైవిధ్యం ఒక ప్రత్యేకమైన వనరు అని మంత్రి పేర్కొన్నారు. నవీన భారత్ ను రూపొందించడంలో విజ్ఞానము, ఆవిష్కరణలు, పాలన సంస్కరణలు ఎంతో కీలక పాత్ర వహించాయని డాక్టర్ సింగ్ అన్నారు.

NSD

PRESIDENT-BOOK LAUNCH

రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో వింగ్స్ టు అవర్ హోప్స్ వ్యాల్యూమ్-2

పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో 2023 ఆగస్టు నుండి 2024 జూలై మధ్య కాలంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ఉపన్యాసాలను పొందుపరిచారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయమంత్రి ఎల్.మురుగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి మాట్లాడుతూ... వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడంలో ఈ పుస్తకం ప్రజలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ పుస్తకంలో నాగరికత నుంచి సంస్కృతి వరకు, విద్య నుంచి ఆరోగ్యం వరకు అనేక అంశాలు వున్నాయన్నారు. ప్రభుత్వం మహిళా ఆధారిత అభివృద్ధి గురించి ముఖ్యంగా ప్రస్తావిస్తూ... ఈ పుస్తకంలో ఉగ్రవాదుల గుండెల్లో భయాన్ని పుట్టించిన చారిత్రాత్మక ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ప్రస్తావించడం జరిగిందన్నారు.

(బైట్ – రాజ్ నాధ్ సింగ్)

ఇదే సభలో సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ... సంక్షేమం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆలోచనలను రాబోయే తరాలకు తెలియజేస్తుందన్నారు. ఆయన ప్రసంగంలో బలహీన వర్గాలను పైకి తేవడానికి రాష్ట్రపతి చేసిన కృషిని ప్రముఖంగా ప్రస్తావించారు.

ఎన్.ఎస్.డి.

PUNJAB-ARMY-IITs

ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా జాతీయ రక్షణ అవసరాల కోసం ఉమ్మడి పరిశోధన, ఆవిష్కరణలు, స్వదేశీకరణను ప్రోత్సహించడానికి, భారత సైన్యం  పశ్చిమ కమాండ్ IIT రోపర్, IIT కాన్పూర్‌లతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. ఇది రక్షణ పరిశోధన అభివృద్ధి (R&D)  ఫీల్డ్-రెడీ ఆవిష్కరణలలో నిరంతర పరిశోధనల కోసం ఒక నిర్మాణాత్మక వలయాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ సహకారం ఇంజనీరింగ్, భౌతిక శాస్త్రాలు, జీవవైవద్య విజ్ఞానశాస్త్రం,

సైబర్ భద్రతతో సహా బహుళ విభాగాల్లో ఉంటుంది. జాతీయ భద్రతా సవాళ్లను పరిష్కరించడానికి విద్యా-సైనిక భాగస్వామ్యాల కోసం ఒక ప్రగతిశీల మార్గదర్శనాన్ని ఈ ఒప్పందాలు సూచిస్తాయి.

NSD

EC TRAINING

13వ బ్యాచ్ బూత్ లెవల్ అధికారులకు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఈరోజు న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్‌లో ప్రారంభమైంది. 379 మంది పాల్గొంటున్న ఈ శిక్షణా శిబిరాన్ని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన శిబిరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ..గత మూడు నెలల్లో ఐదు వేలకు పైగా BLO/BLO సూపర్‌వైజర్లకు న్యూఢిల్లీలో ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చిందని తెలిపారు. ఎన్నికల జాబితా తయారీ, ఎన్నికలు సజావుగా నిర్వహించడం జరుగుతోందని నిర్ధారించడానికి ఈ శిక్షణ కార్యక్రమాలు అవసరమని CEC జ్ఞానేష్ కుమార్ తన ప్రారంభోపన్యాసంలో అన్నారు. ముఖ్యంగా ఓటరు నమోదు, ఫారమ్ నిర్వహణ  ఎన్నికల విధానాల క్షేత్రస్థాయి అమలు లాంటి అంశాల్లో పాల్గొనేవారి ఆచరణాత్మక అవగాహనను పెంపొందించడానికి ఈ శిక్షణను రూపొందించారు. పాల్గొనేవారికి IT సాధనాలపై ఆచరణాత్మక శిక్షణ కూడా లభిస్తుంది.

NSD

CRUDE OIL

ఈరోజు ఇంట్రా-డే ట్రేడింగ్‌లో ముడి చమురు ధరలు దాదాపు ఒక శాతం పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 0.9 శాతం పెరిగి 77 డాలర్లు  75 సెంట్లు వద్ద ట్రేడవగా, WTI క్రూడ్ బ్యారెల్‌కు

0.9 శాతం పెరిగి 74 డాలర్లు 55 సెంట్లు వద్ద ట్రేడయింది. ఇరాన్‌లోని అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేసిన తర్వాత ఈ ధరలు పెరిగాయి. ప్రపంచ ముడి చమురు సరఫరాలో దాదాపు 20 శాతం రవాణా అయ్యే హార్మూజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో ఇది విస్తృత ఆందోళనలను రేకెత్తిస్తోంది.

NSD

CRICKET

బ్రిటన్ లోని లీడ్స్ లో జరుగుతున్న ఆండర్ సన్ టెండూల్కర్ క్రికెట్ ట్రోఫీ మొదటి టెస్ట్ మ్యాచ్ లో ఈ రోజు నాల్గవ రోజు తమ రెండవ ఇన్నింగ్స్ ఆటను ప్రారంభించి భారత జట్టు కడపటి వార్తలు అందేసరికి 3 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. నిన్న రెండు వికెట్లు నష్టపోయి, 90 పరుగుల వద్ద ఆట ముగిసింది. అంతకుముందు ఇంగ్లాండ్ తమ మొదటి ఇన్నింగ్స్ లో 465 పరుగులు చేసింది.

NSD

MODI - PM MUSEUM

ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు న్యూఢిల్లీలో ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం అండ్ లైబ్రేరి సొసైటీ 47వ వార్షిక సర్వ సభ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్, గజేంద్ర సింగ్ షెకావత్, ధర్మేంద్ర ప్రదాన్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి సంగ్రహాలయాన్ని నరేంద్రమోది 2022లో ప్రారంభించారు. దేశ నిర్మాణంలో అన్ని వర్గాల నుంచి వచ్చిన నేతలకు ప్రజాస్వామ్యం ఎటువంటి అవకాశాలు కల్పించింది, దేశ ప్రగతిలో పలువురు ప్రధానమంత్రులు చేసిన కృషిని ఈ సంగ్రాహాలయం గుర్తిస్తుంది.

ఎన్.ఎస్.డి.

NHRC - ODISHA

ఒడిశా రాష్ట్రంలో గంజామ్ జిల్లాలోని గోపాల్పూర్ సముద్ర బీచ్‌లో ఒక మహిళా కళాశాల విద్యార్థిపై సామూహిక అత్యాచారం సంఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ఒడిశా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కు నోటీసులు జారీ చేసింది. ప్రసారమాధ్యమాల్లో వచ్చిన కథనాలను సుమోటోగా తీసుకొని, రెండు వారాల్లో ఒక వివరణతో ఎన్.హెచ్.ఆర్.సి కూడిన నివేదికను కోరింది. ప్రచార మాధ్యమాల్లో లేవనెత్తిన విషయాలు మానవ హక్కుల ఉల్లంఘన తీవ్రతను ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం పరిగణలోనికి తీసుకుంది. కాగా ఈ కేసులో ఏడుగురు నిందితులను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు.

NSD

PUNJAB-ARMY-IITs

To foster joint research, innovation, and indigenization for national defence applications following Atmanirbhar Bharat, Indian Army’s Western Command has signed MoUs with IIT Ropar and IIT Kanpur. This will establish a structured framework for continued engagement in defence R&D and field-ready innovation. The collaboration spans multiple disciplines including engineering, physical sciences, biomedical sciences, and cybersecurity. These engagements signify a progressive roadmap for academic-military partnerships to address national security challenges. These coordinated efforts mark a new chapter in Army-academia synergy for transforming India’s defence innovation ecosystem.

EC TRAINING

The 13th batch of training for Booth Level Officers Supervisors began at the India International Institute of Democracy and Election Management in New Delhi

today. Chief Election Commissioner Gyanesh Kumar inaugurated the programme with an address to the 379 participants. Over five thousand BLO/BLO Supervisors have been trained in the last three months by EC in New Delhi. In his inaugural address, CEC Gyanesh Kumar said that these training programmes are essential to ensure that the preparation of electoral rolls and elections are conducted strictly in accordance with the Representation of People Act. He added that there can be nothing more transparent than law in any democracy and the elections in India are held as per law. The training is designed to enhance participants' practical understanding especially in the areas of voter registration, Form handling, and field-level implementation of electoral procedures. Participants will also receive practical training on the IT tools. The officials will also be provided technical demonstrations and training of EVMs and VVPATs including mock polls.

EVE IRAN-ISRAEL CONFLICT

As the conflict continues between Iran and Israel, Israeli military today claimed it conducted a new wave of airstrikes on Iran in early hours, shortly after intercepting a missile fired from Iran. It said it targetted military infrastructure sites in Iran's Kermanshah province, striking surface-to-surface missile launch and storage facilities. More than 15 warplanes participated in the operation. Iran has also sent waves of missiles and drones into Israel, with blasts heard in multiple cities. On the other hand, Iran's Parliament unanimously approved a proposal to close the Strait of Hormuz, one of the world's most critical oil and gas shipping routes. However, the final move awaits approval from Iran's Supreme National Security Council. The Strait of Hormuz handles a big chunk of global oil exports and liquefied natural gas shipments, making it one of the most strategically vital maritime chokepoints. Meanwhile, U.S. military officials have placed forces across the region on heightened alert. The Pentagon is reportedly preparing for potential naval confrontations to keep the strait open, as any sustained closure would represent an existential threat to global energy security and economic stability. Iran's Foreign Minister, Abbas Araghchi, today arrived in Moscow for talks with Russian President Vladimir Putin and other senior officials regarding regional and international developments. United Nations Secretary-General António Guterres made an impassioned plea for peace during an emergency special session of the

Security Council at UN Headquarters in New York, urging immediate action to de-escalate the crisis. He called for urgent efforts to prevent retaliation and a deeper conflict in the region. The Security Council emergency meeting was called by Russia and China, which proposed a resolution demanding an immediate and unconditional ceasefire.

EVE JITENDRA - SCIENCE

Minister of State for Science and Technology Dr Jitendra Singh has said that the last eleven years turned technology as the engine of India's growth story. Addressing a press conference on scientific achievement in eleven years in New Delhi, Dr Singh said, in 2014, there were only 50 biotech startups, which has increased to more than ten thousand startups. Emphasising India's strength in unity in diversity, he called biodiversity as an exclusive resource vital for sustainable development. Dr Singh also spoke about the crucial role of science, innovation, and governance reforms in shaping a New India.

(Byte - Dr Jitendra Singh) https://x.com/PTI_News

PM - REDDY ARTICLE

Prime Minister Narendra Modi today shared an article on how the pivotal reforms undertaken over the past eleven years have positioned India's mining sector as a beacon of cooperative federalism and transparent governance. Responding to a social media post by Union Minister G Kishan Reddy, Mr Modi said, cooperative federalism is the hallmark of the mining sector, deepening Centre-State cooperation and improving overall governance. In his article, Coal and Mines Minister G Kishan Reddy has said that under the leadership of Prime Minister Modi, strategic initiatives and legislative reforms have ensured a transparent and efficient mining sector.

CRUDE OIL

Crude oil prices rose around one per cent up in intra-day trade today. Brent Crude was trading over 0.9 percent up at 77 dollars and 75 cents per barrel, while WTI Crude was trading over 0.9 percent up at 74 dollars and 55 cents per barrel, when

reports last came in. This spike in prices came after the US strikes on nuclear facilities in Iran. Iran has been threatening to shut Strait of Hormuz, through which around 20 per cent of global crude supply flows, triggering widespread concerns.

NHRC - ODISHA

The National Human Rights Commission (NHRC) has issued notices to Odisha Chief Secretary and Director General of Police over the reported gang rape of a female college student on the Gopalpur sea beach of Ganjam District. Taking suo motu cognizance of media reports, the commission has sought a detailed report within two weeks. The Commission has observed that the contents of the media report is raising a serious issue of violation of human rights. The police have detained seven suspects in the case.

PREZ - ACCOUNTANT

President Droupadi Murmu has said that the world is facing the crisis of climate change and sustainability is no longer a slogan but it has become a necessity. Addressing the National Students' Convocation - 2025 of the Institute of Cost Accountants of India in New Delhi, the President said, the students can bring a great change in the future of the planet with their skills. She said, the Institute of Cost Accountants of India has played a crucial role in making the Indian economy one of the strongest in the world today. The President said, ICMAI has been a partner in the country's progress as it provides highly valuable support to policy makers to the Central, State government and various organisations. She said, the practice of accounting has a long history in India. President Murmu said, accounting and accountability are deeply connected.

(Byte - Droupadi Murmu)

PRESIDENT-BOOK LAUNCH

Defence Minister Rajnath Singh released a book titled Wings to Our Hopes - Volume 2 in New Delhi this evening. This book contains the speeches delivered by President Droupadi Murmu between the period of August 2023 to July 2024.

Information and Broadcasting Minister Ashwini Vaishnaw and Minister of State Dr. L. Murugan also attended the function.

Speaking on this occasion, Defence Minister Rajnath Singh said that this book will inspire the people to work towards achieving the goals of Vikshit Bharat. He said, the book contains the topics related from civilization to culture, education to health among others. Highlighting the women led development approach of this government, the Minister said that India took the historic action under the Operation Sindoor which speard fears among terrorists.

(S/B - Rajnath Singh)

On this occasion, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that this book will make aware the upcoming generations about the welfare thoughts of the President Droupadi Murmu. He highlighted the works done by the President for the upliftment of marginalized prople during his speech.

(S/B - Ashwini Vaishnaw)

This book was released in both Hindi and English, along with an e-version. Compiled by Rashtrapati Bhavan and published by Publications Division, this book offers the curated collection of 51 speeches showcasing the vision, philosophy, and priorities of the President during her second year in the office.

MODI - PM MUSEUM

Prime Minister Narendra Modi today chaired the 47th Annual General Meeting of the Prime Ministers Museum and Library Society in New Delhi. The meeting was attended by Union Minister's Rajnath Singh, Nirmala Seetharaman, Ashwini Vaishnaw, Gajendra Singh Shekhawat and Dharmendra Pradhan among others.

Pradhanmantri Sangrahalaya was inaugurated by Prime Minister Modi in 2022. It recognizes the contribution of all the Prime Ministers and shows how our democracy has provided an opportunity for leaders from every class and tier of society to contribute to nation building.